క్లుప్తంగా

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుడాకాంప్లెక్స్: శ్రీ షిరిడీ సాయి అష్టాంగ ఉచిత యోగా శిక్షణా తరగతులు ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు హుడాకాంప్లెక్స్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. దీనికి సంబంధించి వాల్ పోస్టర్‌లను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర మల్సూర్‌గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఉత్సాహంగా ఉమెన్ బైక్ రైడింగ్



గుర్రంగూడలో రైడర్స్‌డేలో పాల్గొన్న యువతులు

బడంగ్‌పేట్: అంతర్జాతీయ మహిళా రైడర్స్‌డే సందర్భంగా ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలోని గోకార్టింగ్‌లో రైయల్ బ్రదర్స్ బైక్ రెంటల్స్, ఎంబీఎస్‌ఐతో కలిసి ఆర్‌బీ ఫర్ ఉమెన్ బైక్ రైడింగ్ నిర్వహించారు. మహిళల్లో పెరుగుతున్న ఆధారణను గమనించి 8వ ఎడిషన్‌లో 100 మంది మహిళలకు బైక్ రైడింగ్‌లో శిక్షణను ఇచ్చారు. సురక్షితమైన గోకార్టింగ్‌లో ఆసక్తి ఉన్న మహిళలచే రైడింగ్ నిర్వహించారు. మహిళలు బైక్ రైడింగ్‌లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అభిషేక్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ చీఫ్ గ్రీష హసీజా, స్థానిక నిర్వాహకులు, మహిళా రైడర్స్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేతలకు ట్రోఫీని అందిస్తున్న రేవంత్‌రెడ్డి, నాయకులు

కందుకూరు: గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అగర్‌మియాగూడలో ఐపీఎల్ పేరుతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఆర్సీబీ జట్టు కెప్టెన్ సీహెచ్ వినేష్‌కు రూ.30 వేల నగదును ట్రోఫీతో పాటు ఆయన అందజేశారు. ద్వితీయ స్థానంలో ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జంగారెడ్డి, రవీందర్, గణేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

జేపీ దర్గాలో ఎంపీ ప్రార్థనలు

కొత్తూరు: మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఉన్న ప్రఖ్యాతిగాంచిన జేపీ దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి బాబాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆయన దర్గాను దర్శించుకున్నట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, నాయకులు పెంటనోళ్ల యాదగిరి, అజయ్‌నాయక్, ఇంద్రసేనారెడ్డి, మిట్టునాయక్, తస్లీమ్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సాయిరాం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆర్డీఓ సాయిరాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి మొత్తం 2353 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఈరోజు వరకు 538 మంది పోస్టల్ ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసుకునేందుకు అవకాశం ఉందని దీనిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు. ఉద్యోగులు ఇతర ప్రాంతాల్లో విధుల్లో ఉంటారనే వారికి ఈ అవకాశం కల్పించిందని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

జల్‌పల్లి ఓటింగ్ శాతంపై ఫోకస్

- పెంచేందుకు అధికారుల ప్రత్యేక చర్యలు
- ఓటు హక్కు వినియోగంపై అవగాహన
- ప్రశాంత వాతావరణానికి పోలీసుల బందోబస్తు

పహాడీషరీఫ్: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు పోలింగ్ శాతం పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ముస్లిం మైనార్టీ ఓటర్లు అధికంగా ఉండే ఈ మున్సిపాలిటీలో అవగాహనలేమితో ఎక్కువ శాతం మంది ఓటు వేసేందుకు ముందుకు రాని పరిస్థితి నెలకొంటుంది. వెరసి ఈ ప్రాంతంలో 30–40 శాతమే పోలింగ్ నమోదు కావడం పరిపాటిగా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని బస్తీలలో 35 శాతం మాత్రమే నమోదవ్వడం ఇందుకు నిదర్శనం. దీనిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ అధికారులు అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ కమిషనర్ ఎ.వాణిరెడ్డి పర్యవేక్షణలో మెప్మా సిబ్బందితో పాటు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీలు నిర్వహిస్తూ ఓటు ప్రాధాన్యంపై బస్తీలలో వివరిస్తూ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా పోలీస్ అధికారులు కూడా బస్తీలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు.

స్వీప్‌లో భాగంగా

పార్లమెంట్ ఎన్నికలు–2024 స్వీప్(సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్)లో భాగంగా ఓటర్ భాగస్వామ్యం, అవగాహన పేరుతో కార్యక్రమాలు ప్రారంభించారు. ×ఓటు ఫర్ ష్యూర్, ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత, బలమైన ప్రజాస్వామ్యం కోసం ఘనమైన భాగస్వామ్యం× నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీలు చేపట్టారు. ముఖ్యంగా దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, అంగన్‌వాడీ టీచర్స్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కాలనీ అసోసియేషన్లు, యువజన సంఘాలు, నూతన ఓటర్లే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్–12డి ఫారం దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటికి వెళ్లి ఓటును తీసుకునే అవకాశం కల్పించారు.



ఓటు హక్కు అవగాహన ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది

సి–విజిల్‌పై ప్రచారం

రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినట్లయితే ఎవరైనా ఫిర్యాదులు చేసేందుకు ×సి–విజిల్×ను వినియోగించేందుకు మున్సిపాలిటీ వ్యాప్తంగా అవగాహనకు శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ కార్యాలయం, వార్డు కార్యాలయాలు, బస్ షెల్టర్లు, ప్రధాన కూడళ్లలో పోస్టర్లను సైతం అతికించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొంటున్నారు. మద్యం–మాదక ద్రవ్యాల పంపిణీ, ప్రలోభ పెట్టు వస్తువుల పంపిణీ, కుల, మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు వంటి అంశాలపై ఫిర్యాదు చేసిన వెంటనే ఫీల్డ్ టీమ్ క్షేత్రస్థాయికి చేరుకొని మొత్తం 100 నిమిషాలలో రిటర్నింగ్ అధికారి ద్వారా ప్రతి స్పందన లభిస్తుంది.



షాహిన్‌నగర్‌లో కవాతు చేస్తున్న పోలీసులు

చర్యలు తీసుకుంటున్నాం

మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. బీఎల్‌ఓలు ఇంటింటికి తిరుగుతూ ఓటు ప్రాధాన్యం వివరిస్తున్నారు. పోలింగ్ బూత్‌లలో ఫ్యాన్లు, మూత్రశాలలు, దివ్యాంగుల వీల్‌చైర్ల కోసం ర్యాంప్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



– వాణి రెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్

ఉద్యోగ కల్పనలో బీజేపీ విఫలం

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ఏమయిందని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని రాచులూరులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో సంక్షేమం చేసింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్నారు. కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహాచారి, రాణాప్రతాప్‌రెడ్డి, శ్రీధర్‌ముదిరాజ్, సదానంద్‌గౌడ్, లక్ష్మణ్, కృష్ణరాంభూపాల్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, బాబురావు, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, సత్తయ్య, శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మహేందర్, పాపయ్య, బాలమల్లేష్‌యాదవ్, మహేష్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేరికల పర్వం

కందుకూరు: మండల పరిధిలోని బాచుపల్లి, చిప్పలపల్లి, జైత్వారం గ్రామాలకు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ సమక్షంలో జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు.

రంజిత్‌రెడ్డికి మద్దతుగా

మీర్‌పేట: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మీర్‌పేట లెనిన్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంజిత్‌రెడ్డి సతీమణి సీత ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ దేరంగుల యాదయ్య ఆధ్వర్యంలో వారు ప్రశాంత్ నగర్ ఫేజ్–1, మురళీకృష్ణానగర్, భాగ్యకళానగర్‌లలో ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశారని, మిగతావి సైతం విజయవంతంగా అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జెటావత్ రవినాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కందుకూరు: పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తదితరులు

రావిర్యాలలో ఇంటింటి ప్రచారం

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, రాజు, రాజ్‌కుమార్, రంజిత్‌కుమార్, బాలరాజ్, అర్జున్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: ప్రచారంలో తీగల కృష్ణారెడ్డి, సీత



తుక్కుగూడ: ప్రచారం చేస్తున్న నాయకులు

గెలుపే లక్ష్యంగా శ్రమించాలి



మీర్‌పేట: శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరిన మహిళలు, యువకులు

బీజేపీ మహేశ్వరం ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్

మీర్‌పేట: మీర్‌పేటలో పన్నులు అధికం.. అభివృద్ధి శూన్యమని బీజేపీ మహేశ్వరం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్‌కు చెందిన మహిళలు, యువకులు స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మీరాజు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీ తప్ప ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. ఈ ప్రాంతం నుంచి బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డికి భారీ మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మీర్‌పేట ప్రధాన కార్యదర్శి గాజుల మధు, కార్పొరేటర్లు బాలకృష్ణ, నీలారవినాయక్, నర్సింహ, అరుణ, మల్లేశ్‌ముదిరాజ్, రవినాయక్, జ్యోతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రినగర్‌లో

మీర్‌పేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఓటర్లను కోరారు. చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మీర్‌పేట కార్పొరేషన్ 18వ డివిజన్ గాయత్రినగర్‌లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, ధరనీశ్వర్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: దెబ్బడగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు

కొండా విజయం ఖాయం

కందుకూరు: చేవెళ్లలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం ఖాయమైయిందని బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని దెబ్బడగూడలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీతోనే దేశ సమగ్రత, సమైక్యత సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ, జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, భూమిరెడ్డి, చెన్నారెడ్డి, మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీరాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

మీర్‌పేట: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మీర్‌పేట కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మిరాజ్‌కుమార్ దంపతులు కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్‌యాదవ్, బీరప్ప, ఆలయ డైరెక్టర్ యాదగిరి, నాయకులు యాదగిరిముదిరాజ్, నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వరచారి, సత్యం, దయానంద్, వెంకటేష్, ప్రవీణ్, బలరాం పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో ఆదివారం రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అండగా బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే సబితారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యకర్తలతో కలిసి కేట్ కట్ చేశారు. కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



మీర్‌పేట: పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ధనలక్ష్మిరాజ్‌కుమార్ దంపతులు

సరూర్‌నగర్‌లో

హుడాకాంప్లెక్స్: ఎమ్మెల్యే సబితారెడ్డి జన్మదిన వేడుకలను సరూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లు కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సుశీల రెడ్డి, ఇస్మాయిల్, నరేష్‌గౌడ్, రాజు, రాజేష్‌గౌడ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో

తుక్కుగూడ: ఎమ్మెల్యే సబితారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య యాదవ్, సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, నాగేష్, నర్సింహ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



బడంగ్‌పేట్: కేక్ కట్ చేస్తున్న రామిడి రాంరెడ్డి

కాసానికి అండగా నేతల ప్రచారం



కందుకూరు: లేమూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

కందుకూరు: బీఆర్‌ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపిస్తే ఢిల్లీలో తెలంగాణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్ అన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మేఘనాథ్‌రెడ్డిలతో కలిసి శనివారం లేమూరు, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

తుక్కుగూడలో

తుక్కుగూడ: బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిపించాలని ఆదివారం తుక్కుగూడలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సప్పిడి లావణ్య, రవినాయక్, నాయకులు రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

మొయినాబాద్: ఇరవై ఐదేళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ మళ్లీ ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మొయినాబాద్‌లోని ఓ ఫాంహౌస్‌లో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు(పూర్వ విద్యార్థుల సమ్మేళనం) నిర్వహించారు. పాఠశాల రోజుల్లో చేసిన చిలిపి చేష్టలు, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు, యోగక్షేమాలను తెలుసుకున్నారు. చదువుకునే రోజులను గుర్తుచేసుకొని రోజంతా సరదాగా గడిపారు.

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1985–86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 38 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు అప్పట్లో చేసిన చిలిపి పనులను, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరికొకరు యోగాక్షేమాలతో పాటు, కుటుంబసభ్యుల వివరాలను తెలుసుకొని రోజంతా ఉల్లాసంగా గడిపారు.

ఆర్థికసాయం

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని రతన్‌కాలనీకి చెందిన పండ్ల వ్యాపారి మురళీ కుమారుడు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి పండ్ల వ్యాపారులు ముందుకొచ్చారు. ఆదివారం వీధి వ్యాపారుల సంఘం సభ్యులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎండి.వసీం, ఉపాధ్యక్షులు ఎండీ.మతిన్, మీదిపేట రాజశేఖర్, హరీశ్, కోశాధికారి రహమత్‌జానీ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీతోనే బడుగులకు న్యాయం

కొందుర్గు: ధర్మ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ అభ్యర్థి గంట్లవెల్లి రాకేశ్ అన్నారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని గుంజల్‌పహాడ్, జాకారం, రావిర్యాల, గుర్రంపల్లి, తూంపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని, ఎన్నికల అనంతరం ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చెప్పుల గుర్తుకు ఓటు వేసి ధర్మసమాజ్ పార్టీని గెలిపిస్తే అణగారిన వర్గాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే నిరుపేదలకు న్యాయం

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, హామీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమ్డాపూర్, కాసీంబౌలి, నదీమ్‌నగర్, ముర్తుజాగూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో ప్రజలకు సుస్థిర పాలన సాధ్యమవుతుందని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని సూచించారు. చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్, జేవంతు, నాయకులు ఎత్‌మార్‌పల్లి చింతకింది ప్రవీణ్‌రెడ్డి, నర్సింహాగౌడ్, రావూఫ్, అమ్డాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, తిరుపతిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, మద్దెపాగ కృష్ణ, సిద్ధయ్య, గొల్ల శ్రీనివాస్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

మొయినాబాద్: అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారుగుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పరమేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయం

చేవెళ్ల: బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని చేవెళ్ల మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు అన్నారు. మండలంలోని ఆలూరు, ఎర్రోని కోటాల గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తోట చంద్రశేఖర్‌రెడ్డి, శేరి శివారెడ్డి, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, రాజు, మానిక్యరెడ్డి, నరేందర్, దండు సత్తి, రాములు, ఎల్లయ్య, రాంప్రసాద్, వడ్ల శ్రీనివాస్, గణేశ్, బాబు తదితరులు ఉన్నారు.